RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 25 | బుధవారం 20 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




పాలమూరు ప్రాజెక్టులపై

## మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

పాలమూరు ప్రాజెక్టులపై

గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం

ప్రాజెక్టుల విషయంలో పక్షపాతం

కల్వకుర్తి పంపులు కూడా బాగు చేయలేకపోయారు

పాలమూరు ప్రాజెక్టు నీటి

కేటాయింపులు సాధించలేకపోయారు

కృష్ణా నీటిని పదేళ్లు ఏపీకి తాకట్టు పెట్టారు

మంత్రి జూపల్లి కృష్ణారావు

వార్త 2లో

గల్ఫ్ దేశాల విజ్ఞప్తితో ఇరాన్‌పై దాడి

# వాయిదా.. ట్రంప్ కీలక ప్రకటన



ఇరాన్‌పై జరగాల్సిన సైనిక దాడిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గల్ఫ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు దౌత్య చర్చలకు మరికొంత సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. యుద్ధం మరింత విస్తరించకుండా చర్చలను కొనసాగించాలని ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులు కోరారని, దాంతో మంగళవారం జరగాల్సిన దాడిని వాయిదా వేసినట్లు ట్రంప్ వెల్లడించారు.

ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేసినట్లు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. 'ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేశాం.

సంతృప్తికరమైన ఒప్పందం కుదరకపోతే, పూర్తి స్థాయి భారీ దాడికి అమెరికా సిద్ధంగా ఉంది. ఎప్పుడైనా దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని అమెరికా సైన్యాన్ని ఆదేశించా' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ నుంచి వచ్చిన కొత్త శాంతి ప్రతిపాదన, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కూడా దాడిని వాయిదా వేయాలనే నిర్ణయంలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య అణు చర్చలు, హోర్ముజ్ జలసంధి భద్రత, ఆంక్షల సడలింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇరాన్ అణ్వాయు ధాలు అభివృద్ధి చేయకూడదన్న విషయంలో మాత్రం అమెరికా కఠిన వైఖరిని కొనసాగిస్తోంది.




## మేడ్చల్ పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం..

మేడ్చల్ పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తూ ఓ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలడంతో మంటలు భారీగా చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

2

ఆర్థిక తుపాన్

## రాబోతోంది..

రాహుల్ సంచలన వ్యాఖ్యలు



ఐదు రోజుల్లో రెండు సార్లు ఇంధనం ధరలు పెరగడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో ఆర్థిక తుపాన్ రాబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలనుందని, సాధారణ ప్రజానీకంపై ఇది పెనుభారం కానుందని అన్నారు.

వార్త 2లో



2

## వీధి కుక్కలు.. ప్రజల ప్రాణాల భద్రతా అంశంగా పరిగణించండి : సుప్రీంకోర్టు

బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను తొలగించా లంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరిం చాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది.

విజయ్ ప్రభుత్వం

## ఎప్పుడైనా కూలొచ్చు..

ఎంకే స్టాలిన్ సంచలన కామెంట్స్..



2

మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తమిళనాడులో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్లు చేశారు. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చని అన్నారు. ముందస్తు ఎన్నికలకు డీఎంకే శ్రేణులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా సెక్రటరీలతో ఎంకే స్టాలిన్ సమావేశం నిర్వహించారు.




2

## కూకట్‌పల్లి లులు హైపర్ మార్కెట్లో అధికారుల తనిఖీలు.. 150 కిలోల ఆహార పదార్థాల సీజ్

కేజ్రీవాల్, ఆప్ నేతలకు ఢిల్లీ హైకోర్టు

## నోటీసులు జారీ..



2

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని, దూషణాత్మక, పరువు నష్టం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఇతర ఆప్ నాయకులకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది.

జలమండలి జనరల్ మేనేజర్

## ఇంటిపై ఎసిబి దాడులు....

హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో రెడ్ హిల్స్ జలమండలి జనరల్ మేనేజర్ కుమార్ నివాసంపై ఎసిబి దాడులు చేసింది. హైదరాబాద్‌తో పాటు మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మల్లాపూర్‌లోని కుమార్ ఇంట్లో ఎసిబి డిఎస్పి మజీద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. జిఎం కుమార్ బంధువుల ఇళ్లలోనూ సోదాలు కొనసాగుతున్నాయి. ఎసిబి అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. కుప్పలుగా ఉన్న నోట్ల కట్టలు చూసి అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. నగదు లెక్కింపుకు కౌంటింగ్ మెషీన్లు వినియోగిస్తున్నారు.



## భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు..

# మేడ్చల్ పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం..

**మేడ్చల్-మల్కాజ్‌గిరి: అన్వేషనేత్రం ప్రతినిధి**

మేడ్చల్ పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తూ ఓ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలడంతో మంటలు భారీగా చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైరింజన్లతో అతి కష్టం మీద మంటలను అదుపు చేశారు. పోలీసులు కూడా అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో కార్మికులు ఉన్నారా, లేరా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# కూకట్‌పల్లి లులు హైపర్ మార్కెట్లో అధికారుల తనిఖీలు.. 150 కిలోల ఆహార పదార్థాల సీజ్

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

నగరంలో కూకట్‌పల్లిలోని లులు హైపర్ మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా ఉన్న దాదాపు 150 కిలోల ఆహార పదార్థాలను వారు సీజ్ చేశారు. మంగళవారం ఈ హైపర్ మార్కెట్‌లో తనిఖీలు చేపట్టిన అధికారులకు.. పలు ఆహార పదార్థాల్లో పురుగులు ఉండటాన్ని గుర్తించారు. అలాగే నాసిరకం ఆహార పదార్థాలు నిల్వ చేసినట్లు కనుగొన్నారు.కిచెన్ అపరిశుభ్రంగా ఉండడాన్ని అధికారులు గుర్తించారు. పాడై పోయిన కూరగాయలతోపాటు పరిసర ప్రాంతాలలో పురుగులు సంచరిస్తున్నట్లు ఈ తనిఖీల్లో అధికారులు గమనించారు. గడువు సమీపించిన ఆహార పదార్థాలపై తప్పుదారి పట్టించే విధంగా లేబుళ్లు అతికించినట్లు గుర్తించారు. గడువు ముగిసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ ) లైసెన్స్‌తో ప్యాక్‌డ్ ఫుడ్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ హైపర్ మార్కెట్ నుంచి బయటకు వెళ్లే డ్రైనేజ్ కూడా మాంసాహార వ్యర్థాలతో మూసుకుపోయినట్లు ఈ తనిఖీల్లో తేలింది. కల్తీ, అధిక కృత్రిమ రంగుల అనుమానంతో పలు ఆహార పదార్థాల నమూనాలను కూడా అధికారులు సేకరించారు.

# ఆర్థిక తుపాన్ రాబోతోంది..

## రాహుల్ సంచలన వ్యాఖ్యలు

**రాయబరేలి: అన్వేషనేత్రం ప్రతినిధి**

ఐదు రోజుల్లో రెండు సార్లు ఇంధనం ధరలు పెరగడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో ఆర్థిక తుపాన్ రాబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలనుందని, సాధారణ ప్రజానీకంపై ఇది పెనుభారం కానుందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో రెండ్రోజుల పర్యటనకు వచ్చిన రాహుల్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ, బిలియనీర్లు, పారిశ్రామి కవేత్తల కోసం ప్రభుత్వ ఆర్థిక విధానాల రూపకల్పన జరిగిందన్నారు. ఇది పూర్తిగా కుప్పకూలనుందని చెప్పారు. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపై ఆర్థిక సంక్షోభ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వివరించారు. అయితే ఈ ప్రభావం అదానీ, అంబానీ, మోదీలపై ఏమాత్రం ఉండదన్నారు. మునుముందు అంతా ఇక గడ్డుకాలమేనని చెప్పారు. ఆర్థిక సంక్షోభ నివారణకు కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి బదులు విదేశాలకు వెళ్లొద్దని మోదీ చెబుతున్నారని, ఆయన మాత్రం ప్రపంచమంతా తిరుగుతుంటారని విమర్శించారు. 'బిలియనీర్ల కోసం మోదీ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేశారు. గత కొన్ని రోజులుగా ఈ విషయమే ప్రజలకు నేను వివరిస్తున్నాను. ఇప్పుడు ఆర్థిక సంక్షోభం విరచుకుపడనుంది. ఇందువల్ల కీలక పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలపై ఎలాంటి ప్రభావం ఉండదు. వాళ్లు హాయిగా తామున్న చోటే ఉంటారు. కానీ యూపీలోని యువకులు, ప్రజలపై ఈ ఆర్థిక తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుంది' అని రాహుల్ అన్నారు.

# విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చు..

## ఎంకే స్టాలిన్ సంచలన కామెంట్స్..

**చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తమిళనాడులో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్లు చేశారు. విజయ్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలొచ్చని అన్నారు. ముందస్తు ఎన్నికలకు డీఎంకే శ్రేణులు సిద్ధంగా ఉండాలని చెప్పారు. జిల్లా సెక్రటరీలతో ఎంకే స్టాలిన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.డీఎంకేలోని సీనియర్ నేతలు కూడా విజయ్ ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండదని అంటున్నారు. ఆదివారం డీఎంకే పార్టీ సీనియర్ నేత, తిరుచెందూర్ ఎమ్మెల్యే అనిత రాధాకృష్ణన్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. విజయ్ ప్రభుత్వం నాలుగు లేదా ఆరు నెలల్లో కుప్పకూలుతుందని అన్నారు. మళ్లీ ఎంకే స్టాలిన్ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

## ఎప్పుడు.. ఏమైనా జరగొచ్చు..

2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలిచింది. విజయ్ రెండు స్థానాల్లో విజయం సాధించటంతో.. ఓ స్థానానికి రాజీనామా చేశారు. ప్రస్తుతం టీవీకే ఎమ్మెల్యేల సంఖ్య 107 మాత్రమే. వీసీకే, సీపీఐ, సీపీఎమ్, ఐయూఎమ్ఎల్, కాంగ్రెస్ మద్దతుతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 25 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్‌కి తమ మద్దతు తెలిపారు. అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్ వైపు వెళ్లినా లాభం లేకపోవచ్చు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని స్పీకర్ లేదా కోర్టు ఎప్పుడైనా వారిని డిస్‌క్వాలిఫై చేసే అవకాశం ఉంటుంది.కాబట్టి కూటమిలోని పార్టీలే విజయ్ ప్రభుత్వానికి దిక్కు. డీఎంకే పార్టీ కూటమిలో ఏ చిన్న కలకలం సృష్టించినా ప్రభుత్వం కుప్పకూలిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం కూటమిలో ఉన్న వీసీకే పార్టీ డీఎంకే నేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమిలో భాగస్వామిగా ఉంది. టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్‌కు దగ్గరగా ఉన్నప్పుడు.. వీసీకే పార్టీ టీవీకేకు మద్దతు ప్రకటించింది. టీవీకేకు మద్దతు ఇచ్చినంత మాత్రాన తాము డీఎంకే కూటమిని వీడినట్లు కాదని, తమ పొత్తు కొనసాగుతుందని వీసీకే స్పష్టం చేసింది. వీసీకే సాయంతో విజయ్ ప్రభుత్వాన్ని డీఎంకే ఎప్పుడైనా కూల్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పాలమూరు ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

**పాలమూరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం**

**ప్రాజెక్టుల విషయంలో పక్షపాతం**

**కల్వకుర్తి పంపులు కూడా బాగు చేయలేకపోయారు**

**పాలమూరు ప్రాజెక్టు నీటి కేటాయింపులు సాధించలేకపోయారు**

**కృష్ణా నీటిని పదేళ్లు ఏపీకి తాకట్టు పెట్టారు**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

బీఆర్ఎస్ నేతలకు పాలమూరు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 2015లో అప్పటి




సీఎం కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని... రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారని గుర్తు చేశారు. లక్ష కోట్ల ప్రాజెక్టును పదేళ్లలో రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం ఎలా పూర్తి అయినట్లు అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు తర్వాత మొదలుపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లు ఖర్చు చేసి ఎలా పూర్తి చేశారని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గట్టు, కల్వకుర్తి, జూరాల, కోయిల్ సాగర్, భీమా అన్ని ప్రాజెక్టుల విషయంలో పక్షపాతం చూపారని మంత్రి మండిపడ్డారు. కల్వకుర్తి పంపులు కూడా బాగు చేయలేకపోయారన్నారు. పాలమూరు ప్రాజెక్టు నీటి కేటాయింపులు సాధించలేకపోయారని తెలిపారు. కృష్ణా నీటిని పదేళ్లు ఏపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. గద్వాల్‌లోని ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పదేళ్లలో రిస్టోర్ చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో స్వయంగా ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి చర్చించామని చెప్పారు. సీఎం కూడా పాలమూరు వాసి కాబట్టి.. ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కల్వకుర్తి కింద చేపట్టనున్న గొల్లపల్లి రిజర్వాయర్‌ను చేపట్టవద్దని బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

# వీధి కుక్కలు.. ప్రజల ప్రాణాల భద్రతా అంశంగా పరిగణించండి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి**

బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను తొలగించాలంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో జారీ చేసిన ఆ ఉత్తర్వులను సవరించాలని చేసిన విజ్ఞప్తిని కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్కూల్, కాలేజీ, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో కుక్కలను తొలగించాలంటూ జంతు ప్రేమికులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించి ంది. ఈ సందర్భంగా జంతు సంక్షేమ బోర్డు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా తన తీర్పులో.. పలు కీలక అంశాలను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. వీధి కుక్కల సమస్యను జంతు సంక్షేమ అంశంగా కాకుండా ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పిటిషనర్లకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా రూపొందించిన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తి స్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జనాభాను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లతోపాటు ఇతర ప్రదేశాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా యాంటీ రేబిస్ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. రహదారులపై సంచరించే పశువుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.జాతీయ రహదారులపై తిరిగే జంతువుల సమస్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ఏఐ (చీనాూ×)ను కోరింది. రేబిస్ బారిన పడిన లేదా మానవుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే ప్రమాదకర కుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన చర్యలు తీసుకోవచ్చని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల అమలు కోసం విధులు నిర్వహించే ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాలకు సూచించింది. విధులు నిర్వర్తించే క్రమంలో వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు..

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ లో పర్యటించనున్నారు. పుతిన్, భారత పర్యట షెడ్యూల్ ను క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ మంగళవారం తెలిపారు. సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతారని చెప్పారు. ఒక ఏడాదిలో పుతిన్ భారత్ లో పర్యటించడం ఇది రెండోసారి. 2025 డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీకి వచ్చారు. "మరింత సమ్మిళిత, సుస్థిర పాలన కోసం గ్లోబల్ సౌత్ సహకారాన్ని బలోపేతం చేయడం" అనే ఇతివృత్తంతో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా, బ్రిక్స్ నాయకులు గత ఏడాది జూలైలో బ్రెజిల్‌లోని రియో ??డి జనీరోలో చివరిసారిగా సమావేశమయ్యారు. ఈ నెల ప్రారంభంలో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు భారత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కీలక చర్చలు జరిపారు.



# కేజ్రీవాల్, అప్ నేతలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ..

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు షాకిచ్చింది. న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని, దూషణాత్మక, పరువు నష్టం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, ఇతర ఆప్ నాయకులకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి జస్టిస్ స్వరనా కాంత శర్మపై చేసిన వ్యాఖ్యల ఆరోపణలపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుదేజాలతో కూడిన ధర్మాసనం ధిక్కార నోటీసులు ఇచ్చింది. ఈ విషయంలో కౌంటర్ దాఖలు చేయడానికి ఆప్ నాయకులకు హైకోర్టు నాలుగు వారాల గడువు కూడా ఇచ్చింది. తదుపరి విచారణ ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్, సిసోడియా, మరో 21 మందిని నిర్దోషులుగా విడుదల చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) సవాలు చేసింది. న్యాయమూర్తి శర్మ ఈ కేసు విచారణ నుండి తప్పుకోవడానికి నిరాకరించిన తర్వాత, కొన్ని సోషల్ మీడియా పోస్టులు, ఆన్‌లైన్ ప్రచారాలు న్యాయవ్యవస్థను అప్రతిష్టపాలు చేయడానికి, కోర్టు అధికారాన్ని బలహీనపరచడానికి ప్రయత్నించాయన్న ఆరోపణలతో ఈ ధిక్కార కేసు నమోదైంది.

# తీర ప్రాంతంలో వేటాడుదాం, వెంటాడుదాం: చంద్రబాబు

**అమరావతి:**



సముద్రంలో చేపల వేట చాలా కష్టమైన పని అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. చేపల వేటకు ఎంతో ధైర్యం కావాలని అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో సిఎం చంద్రబాబు పర్యటించారు. నెల్లూరు జిల్లా తుమ్మలపెంట వేదికగా 'మత్స్యకారుల సేవ' కార్యక్రమం జరిగింది. మత్స్యకారుల సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ..ఉవ్వెత్తున ఎగిసినపడే అలలకు సైతం ఎదురెళ్లే గుండె ధైర్యం కావాలని, జీవనోపాధి కోసం కుటుంబాలను వదిలి రోజులరబడి వెళ్తారని తెలియజేశారు. మత్స్యకారులు ఎన్నో రోజులు సముద్రంలోనే గడుపుతారని, తుఫాను వస్తే కుటుంబసభ్యులకు సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో తొలిసారిగా రూ. 260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశామని చంద్రబాబు పేర్కొన్నారు. నిరుడు 1,21, 433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం, ఇవాళ 1,30, 796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించామని అన్నారు. సముద్రంలో వేట నిలిచిపోతే పూట గడిచే పరిస్థితి లేదని, వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నామని, 2014-19లో మత్స్య సంపద ఉత్పత్తి 19.18 శాతం పెరిగిందని అన్నారు. తీరం మనదే, బోటు మనదే, వేట కూడా మనదే ఎవరైనా మన తీర ప్రాంతంలోకి వస్తే వేటాడుదాం, వెంటాడుదాం అని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.

# అనారోగ్యంతో మాజీ సిఎం కన్నుమూత

**డెహ్రాడూన్:**

ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, రిటైర్డ్ మేజర్ జనరల్ భువన్ చంద్ర ఖండూరి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మాక్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో ఉత్తరాఖండ్ తో విషాదం నెలకొంది.ఖండూరి మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, మద్దతుదారులు ఆయన దశాబ్దాల అంకితభావంతో కూడిన ప్రజా సేవను స్మరించుకుంటూ సంతాపం తెలియజేస్తున్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు ఆయనకు నివాళులర్పించారు. మాజీ సిఎం మరణం పట్ల ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికి, అలాగే జాతీయ రాజకీయ జీవితానికి తీరని నష్టమని అన్నారు. సోషల్ మీడియా ద్వారా సిఎం ధామి.. ఖండూరి ఆదర్శప్రాయమైన సేవను గుర్తుచేసుకుంటూ, "భారత సైన్యంలో పనిచేస్తున్నప్పుడు, ఖండూరి జాతీయ సేవ పట్ల సాటిలేని అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనంగా నిలిచారు" అని అన్నారు. ఖండూరి నిరాడంబరత, నిజాయితీ, ముందుచూపుతో కూడిన పాలనతో ఉత్తరాఖండ్ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. ఆత్మకు శాంతి చేకూరాలని, దుఃఖంలో ఉన్న కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాని ధామి పేర్కొన్నారు.

# ఆదర్శనీయుని 41వ వర్ధంతి





నల్లగొండ, అన్వేషనేత్రం,మే 19 :

స్వాతంత్ర సమరయోధులు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా 42,47వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో తుమ్మల వీరారెడ్డి , 43వ డివిజన్లో డాక్టర్స్ కాలనీలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సిపిఎం జండావిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో విలువలు కలిగి నిరాడంబరంగా పార్లమెంటు సభ్యుడిగా, శాసనసభ పక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సమగ్ర నీటి సరఫరా విధానంపై ఒక పుస్తకము రాసి వివరణాత్మకంగా వివరించడం జరిగిందని అన్నారు.దోపిడీకి వ్యతిరేకంగా తమ ఇంటి నుండే ఉద్యమం ప్రారంభించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. తన భూమిని పేదలకు పంచి భూ పంపిణీ జరగాలని, కష్టించి పనిచేసే వాళ్లకు కూలి గిట్టుబాటు కావాలని కూలి –భూమి పోరాటాలు నడిపిన వీర యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. స్వాతంత్ర పోరాటంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారు దేశాన్ని వదిలి వెళ్లాలని విద్యార్థి దశ నుండే ఉద్యమాల్లో పాల్గొన్న నాయకుడు అని అన్నారు నేడు సామ్రాజ్యవాదం పెరిగిపోయి ఇతర దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ అశాంతికి కారణం అవుతున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నేడు ఆయన స్ఫూర్తితో పోరాటాలు నడపాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు ఆయన ఆదర్శాలు నేటి తరం పాటిస్తూ వారు కోరుకున్న దోపిడీ లేని సమ సమాజ నిర్మాణానికి కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, కందుల అశోక్, ఎండి సర్దార్ అలీ, కుంభం లక్ష్మమ్మ, మాటూరి సునీత గంజి రాజేష్, బొల్లు రవీంద్ర కుమార్,లకపాక రాజు బాణాల పరిపూర్ణ చారి, బొడ్డుపల్లి సైదులు, వేముల వెంకన్న, కారంపూడి రాము, మాటూరి నరేందర్, సునీత, ముత్తయ్య, కాశయ్య సంతోష తదితరులు పాల్గొన్నారు .

# రైతు హంతకుల సభలా బీఆర్ఎస్ మీటింగ్

### రైతులను మోసం చేసిన పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారు :

### డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

నల్లగొండ,అన్వేషనేత్రం,మే 19 :

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన సభ రైతు హంతకుల సభను తలపించిందని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు అన్యాయం చేసి, నాయకులు మాత్రం ఖజానాలు నింపుకున్నారని ఆరోపించారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కల్లాల వద్ద రైతులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ప్రజలు మరచిపోలేదన్నారు.

ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన ఘటనలు ఇప్పటికీ ప్రజల మదిలో ఉన్నాయని పేర్కొన్నారు. “వరి వేస్తే ఉరి” అంటూ రైతులను భయపెట్టింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రైతులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నల్లచట్టాలకు కేసీఆర్ మద్దతుగా నిలిచారని విమర్శించారు.

నల్గొండ జిల్లాలో మిల్లర్లతో కుమ్మక్కై గత పాలకులు కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించిన ఆయన, సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీతో ఆ అక్రమాలకు చెక్ పెట్టారని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా ప్రజలకు సేవలందించిన ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రజానాయకుడని కొనియాడారు.

ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ, ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ వంటి పథకాలతో రేవంత్ సర్కార్ చరిత్రాత్మక పాలన అందిస్తోందన్నారు. అవినీతి ఆరోపణలతో ఉద్యోగాలు కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 75 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, ఈ నెల 25 నాటికి వంద శాతం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే నగదు జమ చేస్తున్నామని చెప్పారు.

రైతులు, మహిళలు, నిరుద్యోగులు, మధ్యతరగతి ప్రజల ఆశీస్సులతో 2029లో మరోసారి తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఫామ్‌హౌస్ రాజకీయాలతో బీఆర్ఎస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాల రవీందర్ రెడ్డి, బోడ స్వామి, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, మధగోని వెంకన్న, వావిళ్ల దేవదాస్, నాగరాజు, పొట్ట మధు, శరత్, వినీత్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులు లేకుండా వేగవంతమైన దర్యాప్తు

### నేర నియంత్రణ,రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి :

### ఎస్పీ శరత్ చంద్ర పవార్






నల్లగొండ,అన్వేషనేత్రం,మే 19:

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల అరికట్టడంపై పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, కోర్టుల్లో సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, కోర్టు విచారణలు, నిందితులకు శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూఐ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి పెండింగ్ వారెంట్లు, సమన్ల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

ఎన్‌డీపీఎస్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల సరఫరా, రవాణాపై నిఘా పెంచాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో నేషనల్, స్టేట్ హైవేలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేసి హెల్మెట్, సీట్‌బెల్ట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచడంతో పాటు రాత్రి పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని తెలిపారు. దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ వంటి నేరాల నివారణకు గస్తీలు నిర్వహించాలని, హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రాపర్టీ కేసుల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు ఆస్తులు త్వరగా అప్పగించాలని సూచించారు. డయల్–100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా విచారణ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, బ్యాంక్ మోసాలు, ఓటీపీ ఫ్రాడ్లు, ఫేక్ లింకులపై గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటును పెంచేందుకు ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి గౌరవప్రదమైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్‌బీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హైదరాబాద్ :–

తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృద్ధి అధికారి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన దూడం వెంకటరమణ గారు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా దూడం వెంకటరమణ గారికి ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శుభాకాంక్షలు తెలియజేసి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.






ఈ రోజు 25వార్డ్ లో వీశ్రీఖ గారి సహకారం తో బోర్ వెయ్యడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడు తు పట్టణం లో నీటి సమస్య లేకుండా చేస్తాం అని మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ బెండ స్వరూప లాల్ రాజ్ గారు వార్డ్ ప్రజలు పాల్గున్నారు



ఈరోజు తెలంగాణ సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఢిల్లీ రమేష్ గారు, రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు యువతకు ఉపాధి అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ మరియు సాంకేతిక రంగ కార్యక్రమాలను మంత్రి గారు వివరించగా, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పాలన కొనసాగాలని ఢిల్లీ రమేష్ గారు అభిప్రాయపడ్డారు. అలాగే రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ మరియు ప్రజా సంక్షేమ అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# వారంలోగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

దిగుమతులు వేగవంతం చేయడానికి మరిన్ని అన్‌లోడింగ్ పాయింట్ల గుర్తింపు

రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటనలి

సూర్యాపేట జిల్లా న్యూస్ మే :19 (అన్వేషనేత్రం):


జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన లిఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మద్దిరాల మండల కేంద్రం మరియు గుమ్మడివల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తుంగతుర్తి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు, వెంపటి గ్రామం, రావులపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు.

తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. నాగారం మండలం ఈటూరి గ్రామంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి



గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి అధికారులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఆత్మకూర్ (ఎస్) తహసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తహసిల్దార్ శ్రీనివాసరావు, మద్దిరాల తహసీల్దార్ తబిత, వ్యవసాయ శాఖ ఎ ఓ రుహి, తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్, ఏ డి ఏ రమేష్ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజారవాణాను ప్రోత్సహించాలి



నిన్నటి వరకూ కాన్వాయ్ ఎంత పొడుగున బారులు బారులుగా వెంటఉంటే అంత సోషల్ స్టేటస్, పాపులర్. నేడేమో కంప్లీట్ రివర్స్. కాన్వాయ్ వాహనాల సంఖ్య ఎంత తక్కువగా ఉంటే అంత సామాజిక ఆమోదం. ఇదంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మహిమ. మొన్న హైదరాబాద్‌లో, మరుసటి దినం గుజరాత్‌లో ముఖ్యంగా ఇంధన పొదుపు పాఠాలు బహిరంగ సభల్లో ప్రధానమంత్రి దేశానికి బోధించారు. ఏడాదిపాటు నగలు కొనొద్దని మోడీ సూచించిన తెల్లవారి నుంచే బంగారం కొనుగోలును నిరుత్సాహ పరిచే చర్యలకు కేంద్ర ప్రభుత్వం ఉపక్రమిస్తున్నది. గోల్డ్, ప్లాటినం వంటి అలంకార లోహాలను ఖరీదు చేయకుండా సంవత్సరం ఆగాలని వ్యవధి విధించిన పిఎం ఇంధన వాడకం గరిష్ట తగ్గింపునకు మాత్రం పర్టికులర్‌గా కాలావధి చెప్పలేదు. చమురు నిలువలు, ధరాభారం వంటి ప్రతికూలతలు తీవ్రంగా పొంచి ఉన్నందునే ఇంధన వినియోగంపై జాగ్రత్తలను గట్టిగా నొక్కి చెప్పారు. పొదుపు మంత్రాన్ని రెండు రోజుల్లో తనతోనే మొదలుపెట్టినట్టుగా తన వాహన శ్రేణిలో కేవలం రెండు కార్లు మాత్రమే ఢిల్లీ దృశ్యాల్లో మనకు అగుపించాయి. ఈ క్రమంలో ఇంధన పొదుపు గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చి, పాటిస్తున్నదే తడవుగా తెలుగు రాష్ట్రాలు సహా దేశమంతటా తదనుగుణ కదలికలు చురుకుగా మొదలయ్యాయి. అందరికంటే అనేక అడుగులు ముందేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఏకంగా టూ వీలర్ మీద ప్రయాణం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు కార్లతోనే సరిపెట్టారు. మోడీ విజ్ఞప్తిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే అనుసరించారు.

ఇట్లా పాలకులే కాకుండా అక్కడక్కడ అధికారులూ పెట్రోలు, డీజిల్ వాడకాన్ని తగ్గించే ధ్యాసలో ఉన్నారు. తాము ఆచరించడం ద్వారా పౌరుల్లో ప్రేరణ కలిగించాలనే సంకేతం ఇస్తున్నారు. ఈ ఆదర్శాలను పాలకులు ఎన్నాళ్ళు అనుసరిస్తారో కానీ, పాలితులుగా ప్రజలు కూడా ఇంధన పొదుపును ఫాలో కావాలంటే ప్రజా రవాణే ఆధారం. అందుకే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించుకోవాలని ప్రధానమంత్రి హితవు పలికారు. అంతవరకూ బాగానే ఉంది. కానీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ బలోపేతంపై ప్రధాని లోతైన దృష్టి సారించాలి. మెట్రో వ్యవస్థ చాలా పరిమితం. హైదరాబాద్ వంటి మహానగరాల్లోనే ఆ సౌలభ్యం ప్రత్యేకించి అందుబాటులో ఉన్నది. మెజారిటీ రవాణా వ్యవస్థ హంగులు రైళ్లు, బస్సులే. నిత్యం లక్షలాది మందికి పెద్ద దిక్కు రోడ్డు మార్గమే. సాధారణ ప్రజలు బస్సులనే ఆశ్రయిస్తారు. మచ్చుకు చూస్తే తెలంగాణలో సగటున రోజుకు 65 లక్షలమంది బస్సుల్లోనే ప్రయాణం చేస్తారని అంచనా. అత్యంత ప్రజాకర్షక, జనాదరణలతో అనివార్యమవుతోన్న మహిళలకు ఉచిత రవాణా పథకం వల్ల బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఈ పాపులర్ స్కీం భవిష్యత్తులో తక్కిన రాష్ట్రాలకూ విస్తరించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే, ఎన్నికల్లో గెలవాలంటే మేనిఫెస్టోలో ఉంచాల్సిన పథకంగా రాజకీయ పార్టీలు మనసు నిలుపుతున్నాయి. బస్సుల్లో రద్దీ, సమయానికి రాకపోవడం వంటి కారణాలతో వ్యక్తిగత వాహనాలకు ఉన్నట్లుండి స్వస్తి చెప్పడానికి కార్లు, బైకులు వంటి సొంత వాహనాలపై రాకపోకలు సాగించే అనేక మంది సుముఖత చూపకపోవచ్చు. సామూహిక ప్రయాణాలనూ ప్రోత్సహించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తగిన ఏర్పాట్లు, సౌకర్యాలకు రాష్ట్రాలను యుద్ధప్రాతిపదికన పురమాయించాలి. కూర్చుండి జర్నీ చేసేలా బస్సుల సంఖ్యను పెంచాలి. బస్సుల సమయపాలన కంపల్సరీ చేయాలి. రహదారులకు కనీస మరమ్మతుల నిర్వహణ ఎప్పటికప్పుడు జరిగేలా ఇత్యాది మౌలిక స్థితిగతుల మీద ఫోకస్ పెట్టాలి. రొటీన్‌గా వివిధ అంశాలపై రాష్ట్రాలతో ముఖాముఖి, వీడియో కాన్ఫరెన్స్‌లతో రివ్యూ చేసే భారత ప్రభుత్వం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ బాగా అభివృద్ధి చెందేలా తీక్షణ సమీక్షలు తలపెట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థ ఎంత బాగుంటే అంత వ్యక్తిగత వాహనాల వాడకం తగ్గేందుకు అవకాశం ఉంటుంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మీద మరింత విశ్వాసం, ఆదరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపితే ఇంధన పొదుపు పది కాలాలపాటు కొనసాగుతుంది. కాలుష్యం పీడ ఆమేరకు విరగడ అవగలదు.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు


**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %శాశ్రీంశీ =ఝు౦% - 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్...

ప్రభుత్వ ఉద్యోగాల గరిష్ఠ వయోపరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం




కీలక నిర్ణయం తీసుకుంది.
మొత్తం 10 ఏళ్ల సడలింపు
ఏడాది పాటు అమల్లో
రాబోయే నోటిఫికేషన్లకు వర్తింపు
గమనిక: యూనిఫామ్ సర్వీసులకు ఈ సడలింపు వర్తించదు.
నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు-దేవరకొండ




# తెలంగాణ సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల విద్యార్థులకు గుడ్ న్యూస్..

ఇకపై ప్రతి నెలా డైట్, కాస్మెటిక్ బిల్లులు చెల్లింపు.ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న సంక్షేమ హాస్టళ్లకు కూడా నెలవారీగా అద్దె.
2026-27 విద్యా సంవత్సరం నుంచే అమలుకు రూ.221.24 కోట్లు మంజూరు.
సకాలంలో నిధుల విడుదలతో విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం, సజావుగా హాస్టల్ నిర్వహణ.
నేనావత్ దేవరన్ నాయక్
లికాంగ్రెస్ పార్టీ యువ నాయకులు

# వారంలోగా ధాన్యం కొనుగోళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**దిగుమతులు వేగవంతం చేయడానికి మరిన్ని అన్‌లోడింగ్ పాయింట్ల గుర్తింపు**

**రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :19 (అన్వేషనేత్రం):**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన లిఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మద్దిరాల మండల కేంద్రం మరియు గుమ్మడివల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తుంగతుర్తి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు, వెంపటి గ్రామం, రావులపల్లి ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. నాగారం మండలం ఈటూరి గ్రామంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నిజంగా పనిచేసేది టీయూడబ్ల్యూజే ఐజేయు ఐజేయు జిల్లా కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు

**టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు జోరు జిల్లా వ్యాప్తంగా ముమ్మరం**

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే :19 (అన్వేషనేత్రం ):**





ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా కేంద్రంటీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం "దేశంలో 90% మంది జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలంగాణలో జర్నలిస్టుల హక్కుల కోసం గత 50 ఏళ్లుగా పోరాడుతున్నది, భవిష్యత్తులో పోరాడేది మేమే" అని స్పష్టం చేశారు. గుర్తింపు లేని కొన్ని యూనియన్లు తమదే గొప్ప అని ప్రచారం చేసుకోవడం విడ్డూరం. జర్నలిస్టులు జాగ్రత్త వహించి మాయమాటలకు మోసపోవద్దు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్లు అందజేయడానికి మా సభ్యులు దృఢచిత్తంతో పనిచేస్తున్నారు"లి అని హితవు పలికారు. "ఏ యూనియన్‌లో ఉంటే గుర్తింపు, భద్రత ఉంటుందో విజ్ఞతతో ఆలోచించి టీయూడబ్ల్యూజే ఐజేయులో చేరండి" అని పిలుపునిచ్చారు. కలం పట్టినోడి బలం... ఐజేయునిజమైన యూనియన్‌తోనే జర్నలిస్టుకు గౌరవం, గుర్తింపు" జర్నలిస్టు మిత్రులారా... ఆలోచించి అడుగేయండి. మీ కలానికి అండగా ఉండేది టీయూడబ్ల్యూజే ఐజేయుకొత్త సభ్యులు: అన్వేషనేత్రం దుర్గం బాలు ,దిశ పత్రిక తండ నాగేందర్, ఇండియన్ క్రానికల్ గుంటూరు సంతోష్ చక్రవర్తి, బత్తుల సరిత, జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే దేశంలోనే అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ టీయూడబ్ల్యూజే ఐజేయు" అని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు అన్నారు.
టియూడబ్ల్యూజే ఐజేయూ యూనీయన్ సభ్యత్తం తీసుకున్న అన్వేషనేత్రం రిపోటర్ దుర్గం బాబు

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలిగా రాయపూడి భవాని నియామకం

**పలువురు నాయకుల హర్షం**

**నల్లగొండ, అన్వేషణ నేత్రం, మే 19:**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మిర్యాలగూడకు చెందిన శ్రీమతి రాయపూడి భవాని నియామకం పట్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లాకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రాయపూడి భవాని గత కొన్ని సంవత్సరాలుగా పేద ఆర్యవైశ్య కుటుంబాలు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సమర్థవంతమైన నాయకురాలిగా గుర్తింపు



పొందారని తెలిపారు. ఆర్యవైశ్యుల అభిమానాన్ని సంపాదించిన భవానికి రాష్ట్ర పదవి ఇవ్వడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. అలాగే రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా సామ్రాజ్యలక్ష్మి, కోశాధికారిగా అలభట్ల శ్రీదేవి, అదనపు ప్రధాన కార్యదర్శిగా వాసా శ్రీదేవి నియామకాలను కూడా నాయకులు స్వాగతించారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాసులు, కోశాధికారి జైని రాములు, అదనపు ప్రధాన కార్యదర్శి నాల్ల వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ గవర్నర్ సతీష్ కుమార్, కోటగిరి రామకృష్ణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుండా నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి సోమ చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, నాంపల్లి నరసింహ, యామ దయాకర్, కార్పొరేటర్ యామ కవితా దయాకర్, కోటగిరి దైవాదినం, ఎల్వీ కుమార్, లకుమారపు శ్రీనివాసులు, పారేపల్లి శ్రీనివాస్, నల్లగొండ శ్రీనివాస్, యామ మురళి, బండారు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


# పేద మధ్యతరగతి బతుకు మారాలంటే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ రావాలి

పేదల సొంత ఇల్లు కల నిజంలి
తెలంగాణలోలా దేశమంతటా
ఇందిరమ్మ ఇళ్లు
రేషన్‌లో నాణ్యమైన సన్నబియ్యంలి
అర్హులందరికీ రేషన్ కార్డులులి
పరీక్షల్లో పేపర్ లీకేజీలకు ముగింపులి
మహిళలకు భద్రత -- గౌరవం,ఆడపిల్లలకు పూర్తి రక్షణ,మహిళా సాధికారతకు బలమైన చర్యలులి
భారీ ఉద్యోగ అవకాశాలులి
యువతకు కొత్త ఉద్యోగాలు - పరిశ్రమల విస్తరణ ప్రపంచ పెట్టుబడులు భారత్ వైపులి
తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు - విదేశీ కంపెనీల పెట్టుబడులు పెంపు
రైతు -- కార్మిక -- మధ్యతరగతి సంక్షేమంలి
రైతుకు గిట్టుబాటు - కార్మికుడికి గౌరవం
తెలంగాణ విజన్‌తో వికసించే భారత్‌లి
మీ
గాదె శివ
కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యంగ్ లీడర్
వసంత్ నగర్ డివిజన్




ధర్మపురి అరవింద్ గారూ...
రేవంతన్నను విమర్శించే ముందు నిజామాబాద్‌కు ఎంపీగా మీరు ఏం చేశారో ప్రజలకు చెప్పండి!
?31,000 కోట్ల రైతు రుణమాఫీ కేటాయింపు
?21,000 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ
?18,000 కోట్ల రైతు భరోసా
?11,405 కోట్ల బీసీ సంక్షేమ బడ్జెట్
ఇవి కాంగ్రెస్ ప్రభుత్వ అధికారిక లెక్కలు.
మరి మీరు?
మెట్రో ఫేజ్-2కి కేంద్ర నిధులు తేలేకపోయారు
తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడలేదు
42% బీసీ రిజర్వేషన్ కోసం గళమెత్తలేదు
బీసీ సబ్-ప్లాన్, ాదీజ మహిళల సబ్-కోటాపై మౌనం
ఐవశ్రీఅఎఖ
అ వల్ల తెలంగాణకు నష్టం జరిగే ప్రమాదంపై కూడా సైలెంట్!
మరి మీ పసుపు బోర్డు వల్ల రైతుకు వచ్చిన లాభం ఎంత?
కాంగ్రెస్ పునాదుల మీద ఎదిగి...
ఈరోజు అదే కాంగ్రెస్‌ను విమర్శించడం రాజకీయ కృతఘ్నతే!
రేవంతన్న పని మాట్లాడుతుంది... డ్రామా కాదు.
--- డాక్టర్ రేఖ బోయలపల్లి
వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్








సీఎం రేవంత్ రెడ్డి గారు సాధారణ స్థాయి నుంచి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగి సీఎం స్థాయికి చేరుకున్న నాయకుడు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, అన్ని వర్గాలను కలుపుకుపోయే సిద్ధాంతాలతో ముందుకు సాగుతుంది. వ్యక్తిగత విమర్శలు చేయకుండా ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా మాట్లాడాలని ఎంపీ అరవింద్ కు సూచిస్తున్నాం.
శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,
ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రివర్యులు.




అరవింద్ సీఎం రేవంత్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి కాదు నీది. సీఎం రేవంత్ రెడ్డి గారు సాధారణ స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగిన నేత. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నువ్వు ఎంతో నేర్చుకోవాలి. ఎండకు దిమాక్ దెబ్బతిని సీఎం గారి పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావు సరి కాదు.

శ్రీ అనిల్ కుమార్ యాదవ్ గారు,
రాజ్యసభ సభ్యులు.



# బోడుప్పల్ సర్కిల్ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలి

ఎవీజొూడాదీ జుణ పంకజ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు





ఈ రోజు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మల్కాజిగిరి రిజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ గారిని వారి కార్యాలయంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు,మాజీ కార్పొరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ గారు,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ గారు,మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ ప్రశాంత్ గార్లతో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా సర్కిల్ పరిధిలో నెలకొన్న నీటి సమస్యలపై చర్చించారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనేక కాలనీల్లో లోప్రెషర్ కారణంగా తాగునీటి సరఫరా సరిగా అందడం లేదని, వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెంటనే సమస్యలను పరిష్కరించి ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహ రెడ్డి గారిని కలిసిన దళిత నాయకులు ఓంప్రకాష్. ఈరోజు తేదీ 19/05/2026 నాడు తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహ రెడ్డి గారిని వారి కార్యక్రమంలో కలిసిన కాంగ్రెస్ దళిత నాయకులు ఓంప్రకాష్. ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్ష పదవీ కోసం వారిని కలిసి మనవి చేయడం జరిగినది..గత 20సంవత్సరాల నుండి దళితుల సమస్యల పైన ఎన్నో కార్యక్రమాలు చేశానని, అసైన్డ్ ల్యాండ్స్, లెదర్ సొసైటీ, వర్గీకరణ విషయంలో పనులు చేస్తున్నానని తెలిపారు జిల్లా అధ్యక్ష పదవితో మరింత గొప్పగా పని చేస్తానని తెలిపారు..కాంగ్రెస్ పార్టీ దళితులకు చేసిన మంచిని గ్రామా గ్రామనా ప్రచారం చేస్తానని మనవి చేశారు..

# స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం.

। నిన్న కేరళ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సీఎం రేవంత్ మిత్రబృందంతో కాసేపు సరదా సంభాషణ డీకే శివకుమార్, కేరళం సీఎం సతీషన్ తో ముచ్చట్లు 2029 కి రాహుల్ టీం రెఢీ అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యలు




# పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి

నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో మీడియా వృత్తిదారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. తెలంగాణ, మీడియా అకాడమీ, చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో మంగళవారం నిర్వహించిన జర్నలిస్టుల చర్చా కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, అకాడమీకి అనుబంధ సభ్యులు పాల్గొని మీడియా రంగ భవిష్యత్ దిశ, డిజిటలైజేషన్, మీడియా చట్టాలు, శిక్షణ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కమిషనర్, సమాచార ఁ పౌర సంబంధాల శాఖ శ్రీ జి. ముకుంద్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులను అభినందించారు. జర్నలిజం డిగ్రీ చదివే రోజుల్లో పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి పెరిగిందని, అదే తన విజయానికి పునాది అయిందని తెలిపారు. నేడు మీ అందరి ముందుకు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో శ్రీ ఐ. వెంకట్ రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ మరిన్ని పుస్తకాలను అకాడమీకి అందజేస్తానని తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ శ్రీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ జర్నలిజం తనకు ధైర్యం, గుర్తింపు ఇచ్చిందని పేర్కొంటూ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ ఉదుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక జర్నలిజానికి అనుగుణంగా అకాడమీ డిజిటల్ క్లాసులు, ఇంక్యుబేటర్ ఏర్పాటు చేయాలని, గ్యాగ్ ఆర్డర్ వంటి అంశాలపై చర్చలు నిర్వహించాలని సూచించారు.శ్రీ దేవులపల్లి అమర్ మాట్లాడుతూ 16 మంది వెటరన్ జర్నలిస్టుల వీడియోలను పుస్తకాల రూపంలో తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సభ్యులు మీడియా రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం పెరుగుతోందని, జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆధునిక శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములు, డెస్క్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. అకాడమీ భవనంలోని డిజిటల్ సదుపాయాలు, ఆధునిక ఆడిటోరియం, బోర్డు రూమ్, లైబ్రరీ, కంప్యూటర్ రూమ్ వంటి వసతులను మరింత సమర్థవంతంగా వినియోగించి జర్నలిస్టులకు ప్రయోజనం కలిగించాలని అభిప్రాయపడ్డారు. పాత పత్రికలు, అరుదైన పుస్తకాలు, నిజాం కాలం నాటి ప్రచురణలు, తెలుగు గ్రంథాలు తదితరాలను డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు తమ వద్దనున్న విలువైన పుస్తకాలను మీడియా అకాడమీ లైబ్రరీకి విరాళంగా





అందిస్తామని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ మీడియా చట్టాలలో కాలానుగుణ మార్పులు అవసరమని, సోషల్ మీడియాకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి తీసుకురావాలని పేర్కొన్నారు. మహిళా జర్నలిస్టులు మరియు గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జర్నలిజం అనేది సమాజానికి అద్దం పట్టే వృత్తి అని, భయపడకుండా నిజాయితీతో వార్తలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మీడియా అకాడమీ 1996 నుండి జర్నలిస్టుల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తోందని, పుస్తక ప్రచురణలు, మోనోగ్రాఫ్‌లు, శిక్షణా కార్యక్రమాలు మీడియా రంగానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన చర్చా కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కమిషనర్ శ్రీ జి. ముకుంద్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు శ్రీ ఐ. వెంకట్ రావు, శ్రీ కె. రాంచందర్ మూర్తి, శ్రీ కేశవరావు దాసు, శ్రీ ఎస్. నాగేష్ కుమార్, శ్రీ డి. అమర్, శ్రీ బండారు శ్రీనివాస్ రావు, శ్రీ రవీందర్ ఎం.పీ., శ్రీ దిలీప్ రెడ్డి, శ్రీ మాదభూషి శ్రీధర్, శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ జగన్, శ్రీ ఆర్.వి. రామారావు, శ్రీ ఎస్. వినయ్ కుమార్, శ్రీ వై. నరేందర్ రెడ్డి, శ్రీ విరాహత్ అలీ, శ్రీ ఉదుముల సుధాకర్ రెడ్డి, శ్రీ అమీర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొని మీడియా రంగంలో వస్తున్న మార్పులు, డిజిటలైజేషన్, జర్నలిస్టుల శిక్షణ, మీడియా చట్టాలు, సోషల్ మీడియా ప్రభావం, పుస్తక ప్రచురణలు, అకాడమీ భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ, డిజిటలైజేషన్, మీడియా ఆధునీకరణ దిశగా అకాడమీ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రముఖులందరిని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి శ్రీ నాగులపల్లి వెంకటేశ్వర రావు సంయుక్తశీగా శాలువాలతో సీనియర్ జర్నలిస్టులను సత్కరించారు.




నాయకులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలుపునది ఏమనగా,

బంధు సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభకు ఆహ్వానం

రేపు అనగా తేదీ 20/05/2026 బుధవారం నాడు మనుకొండూరు శాసనసభ్యులు, మరియు తెలంగాణ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. కవంపల్లి సత్యనారాయణ గారికి మరియు తెలంగాణ ఎస్సీ డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్గా నియమితులైన డా.ఆరేపల్లి రాజేందర్ గారికి అభినందన సభ.

వేదిక: షోహెబ్ హాల్, సుందరయ్య విజ్ఞాన వేదిక,బాగ్ లింగంపల్లి.సమయం:మధ్యానం 02:00 గం నుండి 05:00 గం వరకు.

కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు , ఈ కార్యక్రమంలో పల్గొనవలసిందిగ మనవి.

ఇట్లు
భైగల్ల ఓంప్రకాష్
ఆర్గనైజింగ్ సెక్రటరీ.
బంధు సొసైటీ, హైదరాబాద్,
మాదిగ మేధావుల ఫోరం.

సామాన్యుడు
సాధారణ జీవితం..
అసాధారణ సేవ...
తన కోసం కాదు,
సమాజం కోసం బ్రతికే వ్యక్తిత్వం
నిజమైన నాయకత్వం.





## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ

ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు చేసిన సీఎం పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని ఆదేశించిన సీఎం జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశం





భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామన్న సిఎం జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశంఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్లకృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు

హైదరాబాద్, మే 19 :

జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్, గన్ పార్కు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని



చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ఆయన ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ , నగరంలోని ప్రముఖ ప్రదేశాలైన అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్ వద్ద అన్ని విభాగాలు సంయుక్తంగా రిహార్సల్స్ చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శి రఘునందన్ రావు, డిజిపి (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, ఎడిజి(ఇంటలిజెన్స్) విజయ్ కుమార్, టిజి జెన్కో సిఎండి హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# భూసార ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం వాడకంపై రైతులకు దిశానిర్దేశం

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు పంట దిగుబడుల్లో కీలకపాత్ర పోషించే భూసార ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులను అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన “రైతు నేస్తం” 92వ ఎపిసోడ్ కార్యక్రమంలో రాష్ట్రంలోని సుమారు 1,600 వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.



ఈ కార్యక్రమానికి గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ సంచాలకులు బి. గోపి, ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులు పంపిణీ చేయబడింది. అనంతరం పచ్చిరొట్ట పంటల సాగు, జిప్సం వాడకం ద్వారా భూసార ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి రైతులకు సాంకేతిక వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ వ్యవసాయంపై ఆసక్తితో ఆయిల్‌పామ్ సాగు చేస్తూ మంచి లాభాలు పొందుతున్న రైతు మహేష్ రఘునాథపల్లి ఖమ్మం జిల్లా, తన అనుభవాలను వివరించారు. జిప్సం వాడకం ద్వారా క్షార ప్రభావిత భూముల్లో సాధించిన ఫలితాలను, ఉద్యాన పంటల్లో వచ్చిన లాభాలను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి వివరించారు. అలాగే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము సాగు ద్వారా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించిన అనుభవాలను సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన మహేందర్, నిజామాబాద్ జిల్లా ఆలూరు గ్రామానికి చెందిన సూర్యరెడ్డి రైతులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూసార ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పంట దిగుబడుల్లో నేల ఆరోగ్యం కీలకపాత్ర పోషిస్తుందని, రైతులు భూసార పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో పచ్చిరొట్ట పంటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు చెప్పారు. గత వానాకాలం--2025లో 0.87 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను రూ.61.27 కోట్ల సబ్సిడీతో 1,89,395 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. దీని ద్వారా సుమారు 7.05 లక్షల ఎకరాల్లో పచ్చిరొట్ట పంటల సాగు జరిగినట్లు పేర్కొన్నారు. వానాకాలం--2026లో 1.39 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ లక్ష్యంగా రూ.113.27 కోట్ల సబ్సిడీతో సుమారు 11.22 లక్షల ఎకరాల్లో సాగు జరిగేలా ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. అలాగే రాష్ట్రంలోని క్షార ప్రభావిత భూముల పునరుద్ధరణ కోసం “సాయిల్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ” పథకం ద్వారా 90 శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 11,456 మెట్రిక్ టన్నుల జిప్సం పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేసినట్లు, ఇప్పటికే 10 జిల్లాల్లో 3,523 మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సబ్సిడీపై అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమం చివరలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమాధానాలు ఇచ్చారు.

డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్
సంచాలకులు, వ్యవసాయ శాఖ
తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్

## తెలంగాణ అవతరణ దినోత్సవం నుంచి రాష్ట్రంలో 2 లక్షల మందికి కొత్త పింఛన్లు అందజేత

ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు పూర్తి
రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జూన్ లో ప్రారంభం
చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు

తెలంగాణ అవతరణ కానుకగా జూన్ 2 నుంచి 2 లక్షల మందికి కొత్త పింఛన్లు.అలాగే పేదల ముఖాల్లో ఆనందమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న మన ప్రజా ప్రభుత్వం.

ప్రధానంశాలు :

కొత్త పింఛన్ల పంపిణీ: జూన్ 2 తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మరో 2 లక్షల మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులకు ఇది ఒక గొప్ప ఆసరా.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు: సొంతిల్లు లేని పేద ప్రజల కలలను నిజం చేస్తూ, జూన్ నెలలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతోంది.యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు: అన్నదాతకు అండగా నిలుస్తూ ఈ నెలాఖరు (మే ఆఖరు) లోగా రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు.అంతిమ లక్ష్యం సంక్షేమమే: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. అటు రైతులకు, ఇటు సామాన్య పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా పారదర్శక పాలన అందిస్తున్నాం.మాట ఇస్తే తప్పని ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం. రాష్ట్ర ఏర్పాటు దినోత్సవం నాడు 2 లక్షల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపబోతున్న మన ముఖ్యమంత్రి రేవంత్ అన్న గారి నిర్ణయం అభినందనీయం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన పాలన కొనసాగుతుంది అని అన్నారు.









## ఆలేరు మొనగాడు మన ఐలన్న..!

ప్రజల మధ్యే ఉంటూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసే నాయకుడు, ఆలేరు అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రజల మనిషి, ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ.. ప్రతి గ్రామం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.




మంత్రులను గడప కూడా తొక్కనివ్వని జవీ ఆనాడు
ఏ పూట వచ్చిన అర్ధరాత్రి
వచ్చినా మంత్రులను కలసి
నేరుగా చర్చించే ముఖ్యమంత్రి ఈనాడులి
“దటీజ్ రేవంతన్న”..!

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట






# చెన్నై ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి దెబ్బ!

ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని సీఎస్కే జట్టు లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో చెన్నై పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం చెన్నై ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ కూడా సమాన పాయింట్లతో ఉన్నప్పటికీ, నెట్ రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల చెన్నై ఒక స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. లక్నో చేతిలో ఊహించని రీతిలో ఓడిపోవడం చెన్నై ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ముందున్న సమీకరణాలు చాలా కష్టంగా మారాయి. సీఎస్కే ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో వారు సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లతో తలపడనున్నారు. ఒకవేళ చెన్నై ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే 14 మ్యాచ్‌లకు గానూ 16 పాయింట్లు సాధిస్తుంది. టాప్ 4 లో నిలిచి ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి 16 పాయింట్లు సాధారణంగా సరిపోతాయి. అయితే ప్రస్తుతం టోర్నీలో ఐదు జట్లకు 16 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించే అవకాశం ఉండటం వల్ల చెన్నైకి తీవ్రమైన పోటీ ఎదురవుతుంది. ఒకవేళ రాబోయే రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే చెన్నై 14 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఆ పరిస్థితిలో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం అవుతుంది. అప్పుడు మిగిలిన జట్ల మ్యాచ్ ఫలితాలు, నెట్ రన్ రేట్ పైనే పూర్తిగా ఆధారపడాల్సి ఉంటుంది. ఈ ఘోర పరాజయంపై చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్ అనంతరం స్పందించాడు. "ప్రస్తుతం మా ముందున్న మొదటి ఛాలెంజ్ చెన్నై చేరుకోవడం, ఎందుకంటే ఇది చాలా లాంగ్ ఫ్లైట్. ఆ తర్వాత మేము హోమ్ గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసి, ఏయే విభాగాల్లో ఇంప్రూవ్ అవ్వాలో వాటిపై ఫోకస్ పెడతాము. చెన్నై పిచ్ కండిషన్స్ కు త్వరగా అలవాటు పడటం ముఖ్యం. మా ముందున్న లెక్కలు చాలా సింపుల్. ఇకపై మేము ఆడే ప్రతి మ్యాచ్‌ను ఖచ్చితంగా గెలవాలి. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు, అంతా చాలా స్పష్టంగా ఉంది. ఆందోళన చెందాల్సిన పని లేదు, మాకు ఒక మంచి రోజు కలిసి వస్తే చాలు. ఎవరైతే ఫామ్ లో ఉంటారో వారు మ్యాచ్‌ను గెలిపించేలా ఆడాలి. రాబోయే మ్యాచ్‌ల్లో ఖచ్చితంగా పుంజుకుంటామనే నమ్మకం ఉంది" అని రుతురాజ్ ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. చెన్నై బ్యాటర్ కార్తీక్ శర్మ అదిరిపోయే హాఫ్ సెంచరీతో రాణించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. లక్నో బౌలర్ ఆకాష్ సింగ్ తన పాత జట్టుపై అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 188 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు చెన్నై బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా మిషెల్ మార్ష్ కేవలం 38 బంతుల్లోనే 90 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు.

# మిచెల్ మార్ష్ విధ్వంసం

చెన్నై సూపర్ కింగ్స్? జోరుకు బ్రేక్ పడింది. హ్యాట్రిక్ విజయాలతో జోష్?మీదున్న ఆ జట్టుకు లఖ్?నవూ సూపర్ జెయింట్స్ తాజాగా షాకిచ్చింది. గత మ్యాచ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంటూ, చెన్నై నిర్దేశించిన 188 పరుగుల టార్గెట్?ను లఖ్?నవూ 16.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఈజీగా ఛేదించేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (90 పరుగులు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (32) చెన్నై బౌలర్లలో ముకేశ్ చౌదరి, స్పెన్సర్ జాన్సన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలుత చెన్నై ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. 20 ఓవర్లలో సీఎస్కే 5 వికెట్లకు 187 పరుగులు చేసింది. కార్తిక్ శర్మ (71 పరుగులు, 42 బంతుల్లో) సూపర్ హాఫ్ సెంచరీకి తోడు చివర్లో డివాల్డ్ బ్రెవిస్ (25 పరుగులు), శివమ్ దూబే (32 పరుగులు) మెరుపులు తోడయ్యాయి. దీంతో ఆ జట్టు స్కోర్ 180ం నమోదైంది. సంజు శాంసన్ (20), రుతురాజ్ (13), ఉర్విల్ పటేల్ (6) విఫలమయ్యారు. లఖ్?నవూ బౌలర్లలో మహారాజ్ సింగ్ 3, మహ్మద్ షమీ, షహబాజ్ అహ్మద్ చెరో 1 వికెట్ పడగొట్టారు. ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్స్? రేసు నుంచి అధికారికంగా దూరమైన జట్లు ముంబయి ఇండియన్స్, లఖ్?నవూ సూపర్ జెయింట్స్. అయితే నిన్న ప్లేఆఫ్స్? రేసులో ముందుకెళ్లే అవకాశం ఉన్న పంజాబ్ జట్టును? ముంబయి మట్టికరిపించి ఆ జట్టు అవకాశాలను కొంతవరకు దెబ్బతీసింది. ఇప్పుడు తాజా మ్యాచ్?లో చెన్నైని చిత్తు చేసిన లఖ్?నవూ ఆ టీమ్ ఛాన్స్?లను కూడా సంక్లిష్టం చేసింది. ప్రస్తుతం 12 మ్యాచ్?ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో సీఎస్కే ఆరో స్థానానికి పడిపోయింది. దీంతో ప్లేఆఫ్స్?కు చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్?ల్లోనూ నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెన్నై తమ తదుపరి మ్యాచ్?లు సన్?రైజర్స్, గుజరాత్?తో ఆడాల్సి ఉంది. అయితే సన్?రైజర్స్, గుజరాత్? కూడా ప్లే ఆఫ్స్? రేసులో ఉండడంతో ఈ మ్యాచ్?లు రసవత్తరంగా ఉండే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ హిస్టరీలో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ సక్సెస్?ఫుల్?గా ఛేజ్ చేసిన టాప్ 5 భారీ టార్గెట్ ఇదే. అయితే ఈ లిస్ట్?లో టాప్ 5లో మూడు చెన్నై పైనే సాధించింది. ఆ జట్టు ఐపీఎల్?లో ఛేదించిన అతిపెద్ద స్కోర్ 213. 2023 ఎడిషన్?లో ఆర్సీబీపై ఈ ఫీట్ నమోదైంది. ఈ మ్యాచ్?లో చెన్నై బౌలర్ అన్షుల్ కంబోజ్ 2.4 ఓవర్లలోనే వికెట్ లేకుండా 63 పరుగులు ఇచ్చాడు. చెన్నై తరఫున ఐపీఎల్?లో అత్యధిక పరుగులు ఇచ్చిన లిస్ట్?లో రెండో స్థానంలో అన్షుల్ నిలిచాడు. ఇందులో అతడు 8 సిక్స్?లు ఇచ్చాడు. గతేడాది ఆర్సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లు బౌలింగ్ వికెట్ లేకుండా చేసి 65 పరుగులు ఇచ్చుకున్నాడు.

# అన్షుల్ కాంబోజ్ చెత్త రికార్డు




ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ అత్యంత ఘోరమైన ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆయన బౌలింగ్ పూర్తిగా లయ తప్పింది. ఈ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓడిపోగా, కాంబోజ్ కేవలం 2.4 ఓవర్లు మాత్రమే వేసి ఏకంగా 63 పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒక సీఎస్కే బౌలర్ ఇచ్చిన అత్యధిక పరుగుల జాబితాలో ఇది రెండో స్థానంలో నిలిచింది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సిన చోట భారీగా పరుగులు ఇవ్వడం జట్టు ఓటమిని శాసించింది. ఈ చేదు రికార్డు కాంబోజ్ కెరీర్‌లో ఒక మాయని మచ్చగా మిగిలిపోనుంది. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ల లిస్టు చూస్తే, 2025లో ఆర్‌సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చి మొదటి స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు అన్షుల్ కాంబోజ్ 2.4 ఓవర్లలో 63 పరుగులు ఇచ్చి రెండో స్థానానికి చేరాడు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA






# పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్ట్స్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు.

# పెద్ది షూటింగ్‌లో ఉండలేకపోయిన చిరంజీవి

'పెద్ది' సినిమా కోసం రామ్‌చరణ్ ఎంతో కష్టపడ్డారని దర్శకుడు బుచ్చిబాబు చెప్పారు. ఆయన దర్శకత్వంలో చరణ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రామ్ చరణ్‌కు కథ చెప్పగానే ఓకే అన్నారు. ఆ తర్వాత ఒకసారి ఇంటికి వెళ్లినప్పుడు చిరంజీవి తనకు కూడా కథ చెప్పమని అడిగారు. ఆయనకు కథ చెప్పడం గొప్ప అనుభవం. చాలా ఆసక్తిగా వింటారు. పాత్రల్లో లీనమైపోతారు. 'పెద్ది' సెట్స్‌కు కూడా వచ్చారు. చరణ్ పడుతున్న కష్టాన్ని చూసి గంటన్నర కంటే ఎక్కువసేపు ఉండలేకపోయారు. ఆయన వచ్చినప్పుడు కుస్తీ పోటీ సీన్ షూటింగ్ జరుగుతోంది. ఎండలో అలా రామ్‌చరణ్ కష్టపడడం చూడలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. 'తండ్రి ఎంత కష్టమైనా పడతాడు కానీ, కొడుకు కష్టాన్ని మాత్రం చూడలేడు కదా..' అనిపించింది. మనం ఎంత కష్టపడితే దానికి తగిన ఫలితం వస్తుంది అని చిరంజీవి చెప్పారు. మీ శ్రమకు తగిన ఫలితాన్ని ఆడియన్స్ ఇస్తారని ప్రోత్సహించారు' అని తెలిపారు. పెద్ది'లో పాటలు కూడా హైలైట్‌గా నిలుస్తాయి. ఏఆర్ రెహమాన్‌తో వర్క్ చేయడం గొప్ప అనుభూతి.

# అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



# అగ్రతారల మూవీకి త్రిష దూరం

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ - రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సిని మా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ - రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434